## వచ్చే ఎన్నికల్లో మహిళలకు
# 33 శాతం రిజర్వేషన్లు తథ్యం



### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మహిళల చిరకాల కోరిక మేరకు వచ్చే ఎన్నికల్లో 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు కావడం తథ్యమని బిఆర్ఎస్ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంలో బిఆర్ఎస్ ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, సునీతా లక్ష్మారెడ్డి, ఎంఎల్‌సి వాణీదేవి, మాజీ ఎంఎల్‌ఏ చంద్రావతి, కరీంనగర్ జడ్‌పి మాజీ ఛైర్ పర్సన్ తుల ఉమ, సీనియర్ నాయకురాళ్లు శ్రీదేవి,అరుణక్క తదితరులను వద్దిరాజు రవిచంద్ర శాలువాలతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**దేశాభివృద్ధిలో పురుషుడితో సమానంగా స్త్రీ భాగస్వామ్యం: బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, మహిళాలోకానికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సామాజిక సంపద సృష్టికర్తలని, దేశాభివృద్ధిలో పురుషుడితో సమానంగా స్త్రీ భాగస్వామ్యం ఇమిడివున్నదని తెలిపారు. సంతానోత్పత్తి అనే అనివార్యమైన ధర్మాన్ని పాటించాల్సిన బాధ్యత స్త్రీకి ప్రకృతి కేటాయించిందని, మానవ మనుగడను కొనసాగించే ప్రత్యేక కర్తవ్యాన్ని అనేక కష్టాలతో నిర్వర్తిస్తున్న మహిళ త్యాగశీలి అని కెసిఆర్ కొనియాడారు.

## దోమల నివారణకు
# తక్షణ చర్యలు

### హైదరాబాద్‌లో ప్రతి వారం డ్రైడే నిర్వహణ హాట్ స్పాట్ ప్రాంతాల్లో ఫాగింగ్
### జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/సిటీ బ్యూరో :** హైదరాబాద్ జిల్లాలో దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి.కర్ణన్‌ను ఆదేశించారు. ఇటీవల జరిగిన హైదరాబాద్ జిల్లా 99రోజుల కార్యాచరణలో దోమల బెడదతోనే ప్రజలు తీవ్ర ఇబ్బందులు దుతున్నారన్న సమస్యనే జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ప్రధానంగా లేవనెత్తారని ఆయన చెప్పారు. దోమల సాంద్రను తగ్గించేలా ఎంటమాలజికల్ సర్వైలెన్స్‌ను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు.అధిక దోమల ప్రభావిత ప్రాంతాల్లో వంద శాతం జ్వరాల పర్యవేక్షణ చేయాలని తెలిపారు.డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత మూడు సంవత్సరాల డేటా ఆధారంగా అధిక దోమల ప్రభావిత ప్రాంతాల్లో వచ్చిన వ్యాధులను వార్డులు, పిహెచ్‌సిల వారీగా సర్వేలు నిర్వహించాలన్నారు. గత సంవత్సర కాలంగా డెంగ్యూ, చికెన్ గున్యా కేసుల లైన్ లిస్టింగ్ చేసి ప్రధాన ప్రాంతాలైన పాఠశాలలు, నిర్మాణ స్థలాలు, నీటి నిల్వ ప్రాంతాలు, స్లమ్ ఏరియాలను గుర్తించి వార్డ్ వారీగా మైక్రోప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ఫీల్డ్ సిబ్బందికి ఫాగింగ్ మరియు ఐఆర్‌ఎస్ షెడ్యూల్ నిర్వహించాలన్నారు. ప్రతి వారం డ్రై డే నిర్వహిస్తూ నీటి నిల్వలు తొలగించాలన్నారు. టెమోఫోస్ రసాయనాల వినియోగం, చేపల ద్వారా లార్వా నియంత్రణ, చెరువులు, కాలువల్లో ఆయిల్ బాల్స్ విడుదల, హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ఫాగింగ్, నిర్మాణ స్థలాలు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల పరిశీలన చేయాలన్నారు. దోమల పెంపక స్థలాలను జియోట్యాగింగ్ చేయడం, లార్వా సాంద్రత మ్యాపింగ్ ద్వారా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ప్రజలు తమ ఇండ్లలో, పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం దారా దోమల నియంత్రణలో ప్రజలకు సహకరించాలన్నారు.

## మహిళల సమస్యలు
# ఇప్పటికీ తీరలేదు

### సిపిఐ వ్యాఖ్య



**న్యూఢిల్లీ:** ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశంలోనూ మహిళా హక్కులు సంపూర్ణంగా అమలవుతున్న దాఖలాలు లేవని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వ్యాఖ్యానించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, హక్కుల కోసం మహిళలు చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకుంది. సామ్యవాద ఉద్యమంతోపాటు మహిళలు చేసిన ఉద్యమాల కారణంగానే చారిత్రాత్మక దినంగా మార్చి 8 అవతరించిందని పేర్కొంది. మహిళలపై జరుగుతున్న దోపిడీ, అసమానతలు, రాజకీయ హక్కుల నిరాకరణ వంటి సమస్యలపై పోరాడాలంటూ 1910లో, విప్లవ యోధురాలు క్లారా జెట్కిన్ ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు పిలుపునిచ్చిన విషయాన్ని పార్టీ ప్రస్తావించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకొంటున్నప్పటికీ, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, హింస, కుల వివక్ష, పితృస్వామ్యం వంటి ఎన్నో సమస్యలతో, దేశంలోని మహిళలు ఇప్పటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ తన ప్రకటనలో పేర్కొంది. మహిళల పట్ల అసమానతలను, వివక్షను, అణచివేతను పూర్తిగా నిర్మూలించామని ప్రకటించుకోగల స్థితిలో ఏ ఒక్క దేశం కూడా లేదని వ్యాఖ్యానించింది. ప్రతికూల పరిస్థితుల్లోనూ ధైర్యంతో, అకుంఠిత దీక్షతో ముందుకు వెళుతున్న మహిళలకు జేజేలు పలుకుతున్నట్టు తెలిపింది. సమానత్వం, గౌరవం, దోపిడీ రహిత, వివక్ష లేని సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉన్నట్టు పార్టీ పునరుద్ఘాటించింది.



## కామ్రేడ్ దుర్గన్న సేవలు మర్చిపోలేనివి
### సిపిఐ జాతీయ సమితి సభ్యుడు యూసఫ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మేడ్చల్ మల్కాజిగిరి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ కుత్బుల్లాపూర్ మండల మాజీ సహాయ కార్యదర్శి కామ్రేడ్ దుర్గన్న సంతాప సభ ఆదివారం జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ సమితి సభ్యుడు యూసఫ్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ లు పాల్గొని మాట్లాడుతూ తండ్రి సాయిలు పట్టిన జండాను వారసత్వాన్ని పునికిపుచ్చుకుని ఎర్ర జండాను పట్టుకొని పేద ప్రజల కోసం పనిచేస్తూ వారికి తగిన సహాయ సహకారాలు అందించే వారన్నారు. ఎప్పుడు ఎవరు ఏమి అడిగినా కాదనే వ్యక్తి దుర్గన్న అని అన్నారు. భౌతికంగా తను లేకున్నా అన్ని ప్రాంతలో తను గుర్తుండిపోతారని తెలిపారు. దుర్గయ్య చేసిన సేవలను అందరు కొనసాగించాలని, అదే ఆయనకు మనం ఇచ్చే నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల కార్యదర్శి స్వామి, తెలంగాణ సాంస్కృతిక సలహా మండలి సభ్యులు దరువు అంజన్న, రచయిత మోహన్ బైరాగి, ఎన్ఎస్‌యుఐ నాయకులు సాయి, ఎఐటియుసి కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, భాస్కర చారి సహాయ కార్యదర్శి రాములు,సిపిఐ నాయకులు నర్సయ్య, నర్సింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అందరూ మహిళలను తక్కువ చేసే వారే

### కల్వకుంట్ల కవిత

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మహిళలు ఏ ఇంట్లో పుట్టినప్పటికీ వారిపైన వివక్ష ఉంటుందని, భర్త, తండ్రి, అన్నఇలా అందరూ మహిళలను తక్కువ చేసే వారేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళతో కలిసి కల్వకుంట్ల కవిత కేక్ కట్ చేశారు. 'గివ్ హర్ స్పేస్' పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. అనంతరం కవిత మాట్లాడుతూ 'స్టాండ్ విత్ హర్' అనే ప్రొగ్రామ్‌తో ముఖ్యమంత్రి మహిళలను అవమానించారని, మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలపై క్రైమ్ రేటు 22 శాతానికి పెరిగిందన్నారు. ఆడవాళ్ల భద్రత ప్రభుత్వ బాధ్యత అని, బిక్ష కాదని అన్నారు. ఆడవాళ్ల ఎక్సర్ సైజ్, ఎడ్యుకేషన్, ఎంప్లాయి మెంట్ అనే మూడు 'ఇ' లను ఫాలో అవ్వాలని సూచించారు. మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదని, సామాజిక తెలంగాణ సాధనలో మహిళలే కీలకమని చెప్పారు. ఆధిపత్యం ఏ రూపంలో ఉన్నప్పటికీ మహిళలు సహించొద్దని, సామాజిక, పురుషాధిక్యతను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తే ఉండొదని సూచించారు. మహిళలకు రాజకీయ పార్టీలు అవకాశం ఇవ్వడం లేదన్నారు. జాగృతిలో మాత్రం మహిళలకు చాలా పెద్ద ఎత్తున అవకాశాలు ఇవ్వబోతున్నామని కవిత తెలిపారు.



## మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫైయర్స్-2026 ప్రారంభం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి హాకీ స్టేడియంలో లో నిర్వహిస్తున్న మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫైయర్స్2026 టోర్నమెంట్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపి అనీల్ కుమార్ యాదవ్ తెలంగాణ ప్రభుత్వ క్రీడా సలహాదారు జితేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు. క్రీడా శాఖ అధికారులు, హాకీ సంఘం ప్రతినిధులు, క్రీడాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ టోర్నమెంట్‌లో పలు దేశాల మహిళల హాకీ జట్లు పాల్గొంటుండటంతో హైదరాబాద్ అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా మరింత గుర్తింపు పొందుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రారంభ మ్యాచ్‌గా ఇండియా ఉమెన్స్ నేషనల్ ఫైల్డ్ హాకీ టీం, ఉరుగ్వే ఉమెన్స్ నేషనల్ ఫైల్డ్ హాకీ టీం జట్ల మధ్య జరిగిన పోరుతో టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారు.

## జాతీయ పరిసర వాయు నాణ్యత ప్రమాణాలు-2009
# అత్యవసరంగా సమీక్షించి అప్‌గ్రేడ్ చేయాలి

### కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరాం రమేష్ డిమాండ్
### ప్రధాని మోదీపై విమర్శనాస్త్రాలు

**న్యూఢిల్లీ :** నానాటికీ కాలుష్య స్థాయిల తీవ్రతపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తంచేసింది. జాతీయ పరిసర వాయు నాణ్యత ప్రమాణాలు 2009ని అత్యవసరంగా సమీక్షించి అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్‌చేసింది. వాటిని ప్రతీచోటా సమర్థవంతంగా అమలు చేయడం సహా పర్యవేక్షించాలని నొక్కిచెప్పింది. కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి ఇన్‌చార్జి ఇన్‌కమ్యుని కేషన్స్ జైరాం రమేష్ ఆదివారం తన 'ఎక్స్' పోస్ట్‌లో ఈ సమస్యపై స్పందిం చారు. ప్రధానమంత్రి (పిఎం) నరేంద్రమోదీని విమర్శల దాడితో తూర్పార బట్టారు. పిఎం 56 అంగుళాల ప్రదర్శితమైంది. కానీ అది వాస్తవానికి పిఎం 2.5 మాత్రమేనని జైరాం రమేష్ ఎద్దేవా చేశారు. నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సిఎపి)కి పిఎం 2.5పై లేజర్‌లాంటి దృష్టి అవసరమని జైరాం రమేష్ చెప్పారు. పిఎం 2.5 అంటే క్యూబిక్ మీటర్‌కు మైక్రోగ్రాములలో 2.5 మైక్రో మీటర్ల కంటే తక్కువ లేదా అంతకంటే వ్యాసం కలిగిన కణపదార్థం దేశంలో తీవ్రమైన పర్యావరణప్రజారోగ్య సంక్షోభానికి కారణంగా ఉద్భవించింది అని మాజీ పర్యావరణ శాఖ మంత్రి అయిన జైరాం రమేష్ తన 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. 2009-2019 మధ్య కాలంలో 655 జిల్లాల నుంచి వచ్చిన డేటా ఆధారంగా 2024 డిసెంబర్‌లో ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్‌లో ప్రచురితమైన ఒక అధ్య యనం పిఎం 2.5 సాంద్రతలో క్యూబిక్ మీటర్‌కు ప్రతీ 10 మైక్రోగ్రామ్ పెరుగుదల మరణాలలో 8.6శాతం పెరుగుదలకు దారితీస్తోందని కనుగొన్నట్లు జైరాం రమేష్ ఎత్తిచూపారు. 2025 లాన్సెట్ కౌంట్ డౌన్ అంచనా ప్రకారం ప్రతీ యేటా 17.2లక్షల మంది భారతీయులు పిఎం 2.5కి గురికావడం వల్ల మరణిస్తున్నారది 38శాతం పెరుగుదల అని ఆయన చెప్పారు. పర్యావరణ, అడవులు, వాతావరణ మంత్రిత్వ శాఖ 2024, 2025 సంవత్సరాలలో పార్లమెంట్‌లో పదేపదే మాట్లాడుతూ వాయు కాలుష్యం పూర్తివివరాలను కచ్చితంగా స్థాపించలేమని అనడాన్ని జైఆరం రమేష్ గుర్తుచేశారు. కానీ ఇంతలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్), ఆరోగ్య మంత్రిత్వ శాఖ సొంత పరిశోధనా సంస్థ లాన్సెట్ ఫైండింగ్స్‌ను ఆమోదించింది. 2017లో 12.4లక్షల మరణాలు వాయు కాలుష్యం వల్ల సంభవించాయని, అయితే ఆ సంవత్సరం మొత్తం మరణాలలో 12.5శాతంగా ఉన్నాయని కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరాం రమేష్ పేర్కొన్నారు.



## 30, 31న ఒబిసి జాతీయ సెమినార్లు
### రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

**ప్రజాపక్షం/సోమాజిగూడ :** పార్లమెంట్‌లో బిసి బిల్లు ఆమోదించాలని, చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 30, 31న ఢిల్లీలో ఒబిసి జాతీయ సెమినార్లు నిర్వహించనున్నట్టు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఆదివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి ఐక్య వేదిక అధ్యక్షులు అనంతయ్య, సి.రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి, మాట్లాడారు. కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి. రూ.2లక్షల కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పథకం ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిసిల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను 25శాతం నుంచి 50శాతానికి పెంచాలని కోరారు. బిసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిల నియామకాలలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి ఎపి, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర చెందిన కేంద్రమంత్రులు, ఎంపిలు, ప్రొఫెసర్లు, మేధావులు, ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగిళ్ల సతీశ్, నేతలు నిఖిల్ పటేల్, శివకుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## రియల్ రంగం గణనీయంగా అభివృద్ధి
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మకమైన నిర్ణయాల వల్ల రియల్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో ' ప్రాపర్టీ పల్స్' అనే ఆంగ్ల రియల్ ఎస్టేట్ వారంతపు పత్రికను మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను ఆకర్షించడంలో హైదరాబాద్ మిగతా నగరాల కంటే ముందంజలో ఉందన్నారు. తెలంగాణ నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త నిర్ణయాలను తీసుకుంటుందన్నారు. ఫ్యూచర్ సిటీతో హైదరాబాద్ కు అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిందని, అనేక దేశ, విదేశీ సంస్థలు హైదరాబాద్‌లో పెట్టుబడులను పెట్టేందుకు ముందుకొస్తున్నాయని వివరించారు. . నగరానికే తలమానికమైన మెట్రో సెకండ్ ఫేజ్, రతన్ టాటా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో 'ప్రాపర్టీ పల్స్' ఎడిటర్ కింగ్ జాన్సన్ కొయ్యడ,క్రెడాయ్ హైదరాబాద్ మాజీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, పట్లోళ్ల కిరణ్, గొట్టేటి రాజేష్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు అమిత్ బట్టు, వనం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత సమాజంపై విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి
### కేంద్ర బడ్జెట్‌లో దళిత అభివృద్ధికి ప్రాధాన్యత లేదు
### డి హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ విమర్శ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశంలో దళితులపై జరుగుతున్న అన్యాయాలు, అణచివేతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలు దళిత సమాజంపై విద్వేషాలను మరింతగా రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. దళిత హక్కుల పోరాట సమితి రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభ ఆదివారం దాసరి నారాయణ అధ్యక్షతన రాజేంద్రనగర్‌లోని దేవరాజ్ భవన్ జరిగింది. ఈ సమావేశానికి అతిథులుగా సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు హాజరయ్యారు. మహాసభలను ప్రారంభిస్తూ మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో దళితుల అభివృద్ధి, సంక్షేమానికి సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం బిజెపి ప్రభుత్వ అసలు వైఖరిని బయటపెడుతోందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా, సామాజిక న్యాయం అనే మూల సూత్రాన్ని పక్కనబెట్టి బిజెపి ప్రభుత్వం దళితుల అభ్యున్నతిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులను దళితుల అభివృద్ధి కోసం కేటాయించాల్సిన సమయంలో, ఆ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించడం దళితుల పట్ల జరుగుతున్న వ్యవస్థాపిత అన్యాయానికి నిదర్శనమని అన్నారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం, గృహ నిర్మాణం వంటి కీలక రంగాల్లో దళితుల అభివృద్ధికి తగినంత నిధులు కేటాయించకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని స్పష్టంగా చూపిస్తోందని పేర్కొన్నారు. దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులను పూర్తి స్థాయిలో దళితుల సంక్షేమ కార్యక్రమాలకే వినియోగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. అలాగే సబ్ ప్లాన్ నిధుల కేటాయింపులు, ఖర్చులపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన కోసం దళితులు, ప్రజాస్వామ్యవాద శక్తులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరుట్ల రాజ్ కుమార్, టీ రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిసి కుల గణన చేపట్టాలని '23న చలో ఢిల్లీ'
### జాజుల శ్రీనివాస్ గౌడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఏప్రిల్ ఒకటో తేదీ నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానున్న జాతి జనగణనలో బిసి కులగనన చేపట్టాలనీ, తెలంగాణ రాష్ట్రంలో చేసిన బిసి రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈనెల 23న బిసిల చలో ఢిల్లీ చేపట్టినట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఒక రోజు భారీ ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. కొన్ని దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా సమగ్ర కులగలను చేపట్టాలని బిసిలు ఉద్యమాలు చేపడితే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి, ఏప్రిల్ 30, 2025న జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో జాతీ జన గణనలో సమగ్ర కులగణన చేపడతామని ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. ఈ భారీ ధర్నాకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి బిసిలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి, విజయవంతం చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.



## సైబరాబాద్ ఇస్కాన్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నల్లగండ్ల గోపన్‌పల్లిలో ఇస్కాన్ సైబరాబాద్ ఆలయ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ కార్యక్రమం వైభవం గా జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్కాన్ నల్లగండ్లలోని గోపన్నపల్లి ప్రాంతములో ఉన్న శ్రీ రంగనాథ స్వామి ఆలయం ప్రక్కన గల 6000 గజాల భూమిని కేటాయించింది.ఈ కార్యక్రమం లో కొండా సురేఖ తో పాటు స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాజీ కార్పొరేటర్ గంగాధర్, తెలంగాణ ఎండోమెంట్స్ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఇస్కాన్ అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా మంత్రి సురేఖ మాట్లాడుతూ,నేటి కాలంలో యువతకు కేవలం డిగ్రీలు మాత్రమే కాకుండా నైపుణ్యాలు కూడా చాలా అవసరం అని, యువతకు సరైన దిశలో మార్గదర్శనం లభిస్తే వారు దేశ అభివృద్ధిలో గొప్ప పాత్ర పోషించగలరని అన్నారు. ఈ ఆలయం ద్వారా యువతకు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సంస్కృతి మరియు నైతిక విలువలు, వృత్తి నైపుణ్యాలపై శిక్షణ అందించే కార్యక్రమాలు నిర్వహించవచ్చునన్నారు. ఇస్కాన్ సైబరాబాద్ ఆలయం అధ్యక్షులు శ్రీ రామ్ దాస, ఇస్కాన్ మహారాజులు, ప్రభుజీలు, ప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు భూమిపూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై
# సిఎం వ్యాఖ్యలు హర్షణీయం
### జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ

**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రజాభవన్‌లో నిర్వహించిన మహిళా జర్నలిస్టుల సత్కార్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో సానుభూతితో ఉన్నామని ప్రకటించడం హర్షణీయమని జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఒక ప్రకటనలో పేర్కొంది. సుదీర్ఘ కాలంగా న్యాయ వివాదాల్లో చిక్కుకున్న అంశాన్ని సానుకూలంగా పరిష్కరించి భవిష్యత్తులో ఏ విధమైన న్యాయ, చట్టపరమైన సమస్యలు రాకుండా పరిష్కారం చేస్తామని సిఎం ప్రకటిచడంపై పట్ల సొటీ తరుపున ముఖ్యమంత్రికి రేవంత్‌రెడ్డికి ధనవ్యాదాలు తెలియజేస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నేమాని భాస్కర్, డైరెక్టర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే 75 మంది సొసైటీ సభ్యులు మరణించిన నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా స్థలాలు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్

**ప్రజాపక్షం/హైదరాబాద్:**ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా నగరంలో తెలంగాణ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టింది. హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆగ్రా డ్రగ్స్ డెన్‌ను గుర్తించింది. ఆదివారం పక్కా ప్రణాళికతో ఎటాక్ చేసింది. భారీ ఎత్తున మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకుంది. పది కెజిల మెపిడ్రిన్, వెయ్యి లీటర్ల ముడిసరుకు సీజ్ చేసింది. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి.. ఆగ్రా పోలీసులకు అప్పజెప్పింది. గంజాయి, డ్రగ్స్ రహిత తెలంగాణను తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇక నుంచి రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మినా.. కొనుగోలు చేసినా కఠినంగా శిక్షిస్తామని సీఎం రేవంత్ హెచ్చరించారు. నార్కోటిక్ బ్యూరోను ఇకపై 'ఈగల్'గా పిలుస్తామని.. ఎక్కడ గంజాయి కనిపించినా ఈ ఈగల్ పట్టుకుంటుందన్నారు. గంజాయిని గమనించినా.. డ్రగ్స్ ఆనవాళ్లను పరిశీలించినా.. క్షణంలోనే పట్టేస్తాయన్నారు. డ్రగ్స్ సరఫరాదారులపై, వినియోగదారులపై నిరంతరం నిఘా ఉంచుతామని ఇక నుంచి వారికి నిద్రలేని రాత్రులేనని అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని రాష్ట్రం నుంచి సమూలంగా నిర్మూలిస్తామని స్పష్టం చేశారు. ఈగల్ వ్యవస్థ డ్రగ్స్ నెట్వర్క్‌ను పసిగట్టి.. వేగంగా చర్యలు తీసుకుంటుందని వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగానే.. ఈగల్ టీమ్ దేశమంతా జల్లెడ పడుతోంది. దేశంలోని ఏ మూలనుంచి డ్రగ్స్ వచ్చినా.. ఆ మూలకు వెళ్లి.. మూలాల నుంచే ప్రక్షాళన చేస్తోంది.

**మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, నాచారం సర్కిల్-8, ఎంఎంసి.
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు
NIT No. MMC/NC-8/E/3/2025-26 తేది: 07.03.2026
క్ర.సం. 1, NIT No. MMC/NC-8/E/3/2025-26,తేది: 07.03.2026, పని పేరు: 2 పనులు, ఎంఎంసి, నాచారం సర్కిల్-8లో రంజాన్ పనులు, విలువ: రూ.3,98,884, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 09.03.2026న మ.3.00గం.లకు, బిడ్ దాఖలుకు ఆఖరి తేది: 10.03.2026న మ.3.00ల వరకు, బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేదీ & సమయం: 10.03.2026న మ.3.00గం.ల వరకు, ప్రైస్ బిడ్ ప్రారంభ తేది: 10.03.2026న మ.3.01 గం.లకు, కార్యాలయం పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నాచారం సర్కిల్-8, ఎంఎంసి, ఐసిఐఎల్, హైదరాబాద్. సెల్ నెం. 8790374055. మరిన్ని వివరాలకు https://tender.telenagana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నాచారం సర్కిల్-8, ఎంఎంసి.
DIPR R.O. No. : 16641-PP/CL/ADVT/1/2025-26, Date: 08-03-2026

## ఉదండాపూర్ నిర్వాసితులకు రూ.338 కోట్ల పరిహారం



ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**ప్రజాపక్షం/జడ్చర్ల:** ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజ్ కింద పెంచిన మొత్తాలతో కలిపి రూ.338 కోట్లను చెల్లించడానికి ప్రభుత్వం అం గీకరించిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ మొత్తాన్ని రెండు నెలల్లో నిర్వాసితులకు అందజేస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ కూడా ఇచ్చారని ఆయన వెల్లడించారు. దీనితో పాటుగా మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఇచ్చిన తరహాలోనే ఉదండాపూర్ నిర్వాసితులకు కూడా ప్లాట్లు రిజిస్టర్ చేసి ఇవ్వాలని కోరమాని చెప్పారు. హైదరాబాద్‌లోని జలసౌదలో ఆదివారం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పై జరిగిన అధికారిక సమీక్షా సమావేశంలో ఈ విషయాల పై చర్చించడం జరిగిందని అనిరుద్ రెడ్డి వివరించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా ఉదండాపూర్ నిర్వాసితులకు ఇచ్చే పరిహారాన్ని రూ.18 లక్షలకు పెంచడం, ఈ కారణంగా నిర్వసితులకు అదనంగా రూ.146 కోట్ల రూపాయల మొత్తాన్ని చెల్లించడానికి ప్రభుత్వం గతంలోఓనే అంగీకరించిందని గుర్తు చేశారు. ఉదండాపూర్ ప్రాజెక్ట్ పనులను కూడా త్వరిత గతిన పూర్తి చేయడానికి కూడా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. ఉదండాపూర్ నిర్వాహితుల విషయంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి లేవనెత్తిన అంశాల పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## సామాజిక అణచివేత మహిళల అభ్యున్నతికి విఘాతం



ఎఐటియుసి ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ :** నేటి పురుషాధిక్య సమాజంలో మహిళలపై జరుగుతున్న సామాజిక అణచివేత స్త్రీల అభ్యున్నతికి సామాజ అభివృద్ధికి తీవ్రమైన విఘాతమని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏటీయూసీ) ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కాంట్రాక్ట్ పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ శ్రామిక మహిళలు ర్యాలీ నిర్వహించి కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం కాంట్రాక్టు కార్మికులను శాలులతో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మహిళలపై రోజురోజుకు హింస, వేధింపులు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకటేష్, కోటేశ్వర్ రెడ్డి, ఆస్పత్రి బ్రాంచ్ అధ్యక్షులు రంగన్న, అవుట్ సోర్సింగ్ ఉద్యగుల సంఘం బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్, యూనియన్ బ్రాంచ్ మహిళా నేతలు, శ్రామిక మహిళలు పద్మ, నాగమ్మ, రేణుక, లక్ష్మ మ్మ, ఎల్లమ్మ, జ్యోతి, ఇందిరా, మమత, సుధా, లక్ష్మి, యాదమ్మ, శైలజా, కవిత, నరసమ్మ, అంజమ్మ, విజయ నిర్మల, శ్రావణి, భీమన్న, లోకేష్, యాదయ్య, వెంకటన్న, మన్యం, నరేష్, రాఘవేందర్, జగ్గ నాయక్, బలరాజ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో గద్దర్ విగ్రహావిష్కరణ



హాజరైన ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/కల్వకుర్తి:** ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహాన్ని ఆదివారం కల్వకుర్తిలో ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు గద్దర్ కూతురు, రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెలతో కలిసి విగ్రహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపి మల్లురవి మాట్లాడుతూ శ్రామికులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాతం పోరాడిన గొప్ప వ్యక్తి గద్దర్ అని ఆయన సేవలను కొనియాడారు. గద్దర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గద్దర్ నమ్మిన సిద్ధాంతం కోసం కడదాక పోరాడిన గొప్ప వ్యక్తి, నీస్వార్థంగా జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఆయన పోరాటం ఎంతో చిరస్మరణీయమని,గత పాలకులు గద్దర్‌కు తగిన గుర్తింపు ఇవ్వలేదని తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. వెన్నెల మట్లాడుతూ మా నాన్నగారి సేవలను స్మరించుకుంటు విగ్రహాన్ని నెలకొలల్పడం గొప్ప విషయమని నిర్వహకులను అభినందించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కళాకారుల ఆటపాటలు నభికులను ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రత్నమాల,వైస్ చైర్మన్ శాన్‌వాజ్‌ఖాన్,మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు లక్ష్మ ణశర్మ,కమిటీ సభ్యులు, కళాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తపై అవగాహన




**ప్రజాపక్షం/అమరచింత:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రణాళిక 99 కార్యాచరణలో భాగంగా ఆదివారం అమరచింత మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో తడి చెత్త పొడి చెత్తపై ప్రజలకు పురవైస్ చైర్ పర్సన్ రాధా అరుణ్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ భర్త యగు ఎస్ఎం. అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఇంటిలోని తడిచెత్త పొడి చెత్తలను వేరు చేసి మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త బండిలో వెయ్యాలని కాలనీవాసులకు కోరారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే సబ్ స్టేషన్ కు ఎదురుగా ఉన్న మున్సిపాలిటీ డిఆర్సిసి షెడ్డు నందు కంపోస్టు యూనిట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాల్గవ వార్డు కౌన్సిలర్ వనితా ప్రకాశం, మున్సిపల్ సిబ్బంది, ఆర్పిలు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# మరింత వేగవంతంగా ఆసుపత్రి నిర్మాణ పనులు



మక్తల్‌లో 150 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి

**ప్రజాపక్షం/మక్తల్:** 150 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదివారం పరిశీలించారు. మక్తల్ పట్టణంలో కొనసాగుతున్న ఆసుపత్రి పనులతో పాటు ఇంకా చేపట్టాల్సిన పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నిరుపేద ప్రజాల సంక్షేమం కోసం ఏర్పడుతున్న ఈ ఆసుపత్రి నిర్మాణం పనులు మరింత వేగవంతంగా చేపట్టాల్సిందిగా మంత్రి సూచించారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడేది లేదన్నారు. నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులు కాంట్రాక్టర్లకు మంత్రి సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులను నవంబర్‌లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 167వ జాతీయ రహదారికి సంబంధించిన స్థలాన్ని కూడా మంత్రి పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా విశాలమైన రోడ్డు ఉండాలన్నారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం స్థానికంగానే అందుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానికంగానే అన్ని రకాల వైద్య సేవలు అందించడం లక్ష్యంగా 150 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఆసుపత్రి నిర్మాణ పనులు దాదాపుగా చివరి దశకు చేరుకున్నాయని మిగతా పనులన్నీ కూడా వేగవంతం చేయాలని ఆయన సూచించారు. జాతీయ రహదారికి అతి చెరువులో ఉండడం వల్ల ప్రజలకు రవాణా సౌకర్యం ఇబ్బందులు లేకుండా విశాలమైన రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా మక్తల్ అనుగొండ రోడ్డు నుండి కూడా ఆసుపత్రికి రోడ్డు మార్గం కల్పిస్తామని తెలిపారు. నలుదిక్కుల నుండి రోడ్డు సదుపాయం కల్పించడం కోసం కృషి చేస్తామన్నారు. నవంబర్ నాటికి నిర్మాణ పనులను పూర్తి చేస్తే డిసెంబర్‌లో ఆసుపత్రిని ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ కుమార్ గుప్తా, బోయ రవికుమార్, వాకిటి హనుమంతు, కావాలి తాయప్ప, ఫయాజ్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ప్రజాపక్షం/ధన్వాడ:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధన్వాడ పట్టణ గ్రామ సర్పంచు వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ మహిళా మణులకు ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు పి.జ్యోతి మాట్లాడుతూ భారతదేశం గొప్పదేశంగా మహిళామూర్తులను గౌరవిస్తూ భారతమాత గోమాత గంగామాత అని మహిళలకు ఉన్న గౌరవం గుర్తు చేసే విధంగా సనాతన ధర్మంలో మహిళలు గౌరవించడం ఆనవాయిథీ అన్నారు. ఏడవ వార్డు మెంబర్ కొల్లంపల్లి కథలప్ప మాట్లాడుతూ మహిళా మూర్తులు లేనిదే ఈ ప్రపంచం లేదు భూమాతకు ఉన్న సహనంతో ఇంటిని ఎల్లదీసే బాధ్యతతో ఉన్న మహిళలను ఈ ఒక్కరోజు కాకుండా మహిళను తల్లిగా చెలిగా భార్యగా మనకు సేవలందించే సహనం కలిగిన మహిళలను ప్రతిరోజు గౌరవించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డు మెంబర్ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం మాధారం గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని, గ్రంథాలయాన్ని, ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.20 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రజలకు అంకితం చేశారు. అలాగే రాకమకొండ సమీపంలో రూ.11.20 లక్షలతో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైప్ లైన్‌ను, అదేవిధంగా రూ.8 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రైమరీ హెల్త్ సెంటర్, ఎస్సీ కమ్యూనిటీ హాల్, గ్రామంలో ఏర్పాటు చేసినర హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను కూడా ఆయన ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందన్నారు. తెలంగాన్ విజన్ 2047 లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమం వంటి రంగాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. మాధారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాకమకొండ లో కొలువైన శ్రీ తిరుమలనాథ స్వామి వారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదిరెడ్డి, టంకర కృష్ణయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, ఉప సర్పంచ్ మంజుల వెంకటేష్, నాయకులు వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, లోకేష్, ఆంజనేయులు గౌడ్, అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో హెచ్‌పివి టీకా ప్రారంభం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** కల్వకుర్తి ప్రభుత్వ అసుపత్రిలో ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా హెచ్‌పివి టీకాను ప్రారంభించారు.14 సంవత్సరాలు నిండిన అమ్మాయిలను భవిష్యత్‌లో గర్భసంచి ముఖద్వారానికి వచ్చే సర్వైకల్ క్యాన్సర్ రాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ భీమ్లానాయక్ తదతరులు ఉన్నారు.

## మార్కెట్ యార్డు మంజూరు



**ప్రజాపక్షం/అడ్డాకుల:** మండల కేంద్రానికి డ్రాప్ నోటిఫికేషన్ లో మార్కెట్ యార్డ్ మంజూరైన సందర్భంగా ఆదివారం పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా కిషన్ సేల్ అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి మాట్లాడుతూ గతంలో మండల శివారులో గల 161 సర్వే నెంబర్‌లో కాటారం పలుగుగుట్ట దగ్గర 6 ఎకరాల 20 గుంటలు స్థల పరిశీలన సేకరించి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు ప్రపోజల్ పంపించారని, భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల మూడు మండలాలకు కలిపి డ్రాప్ నోటిఫికేషన్‌లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ మంజూరైనందున మండల కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు బి.దశరథరెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, వేగనాథ్, జగదీష్ ఆచారి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 22 ప్యాకెజీ కెనాల్ నీళ్లు విడవాలని రైతుల విజ్ఞప్తి



**ప్రజాపక్షం/మక్తల్ :** నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలంలో పంచదేవ్ పహాడ్ గ్రామం నుండి భూత్పూర్ వరకు డ్యాంకు కృష్ణా నది నీళ్లు 46 ప్యాకేజ్ కెనాల్ ద్వారా నీటిని భూత్పూర్ డ్యాంకు పంపిస్తారు. ఈ కెనాల్ పక్కన వివిధ గ్రామాల రైతులు వివిధ పంటలు వేస్తారు. భూత్పూర్ నుండి 22 ప్యాకేజీ కెనాల్ ఒక్కటి ఉంది. ఈ కెనాల్ భూత్పూర్ నుండి పంచలింగల్ గోప్లాపూర్ చిట్యాల పంచదేవ్ పహాడ్ పస్పుల వివిధ గ్రామాలకు ఈ 22 ప్యాకేజ్ ద్వారా నీళ్లు వస్తుంది. అదేవిధంగా నెల రోజుల నుండి ఈ కెనాల్ నీళ్లు రావడం లేదు ఈ కెనాల్‌ను నమ్ముకుని వివిధ గ్రామాలు వరి పంట వేరుశనగ వివిధ పంటలు వేయడం జరిగింది. కావున దయచేసి అధికారులు తక్షణమే మా పంటలకు నీళ్లు ఇడవాలని వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు.

## ఏదైనా సాధించాలంటే త్యాగాలు చేయాల్సిందే

విశ్రాంత సిబిఐ జెడి లక్ష్మీనారాయణ



**ప్రజాపక్షం/మహబూబ్ నగర్:** జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే కష్టపడటమే కాకుండా త్యాగాలు కూడా చేయాల్సి ఉంటుందని విశ్రాంత సిబిఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నగరంలోని బోయపల్లి వైటిసి బిల్డింగ్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 150 మంది పదవ తరగతి విద్యార్థులకు ఐఐఐటీ కళాశాలలో సీటు సాధించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత 42 రోజులుగా కొనసాగుతున్న ఈ శిక్షణా కార్యక్రమం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంలో మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే పెద్ద లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించడానికి క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. విజయాన్ని సాధించాలంటే సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, పట్టుదలతో చదవడం, లక్ష్య సాధన పట్ల నిబద్ధత కలిగి ఉండటం చాలా అవసరమని చెప్పారు. విద్యార్థులు కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడమే కాకుండా సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తన గురువు ఎ.పి.జె అబ్దుల్ కలామ్‌ని స్మరించుకుంటూ, ఒక ప్రజాప్రతినిధి ఎలా ఉండాలో ఆయన ఎప్పుడూ చెప్పే వారని తెలిపారు. అదే విధంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న తీరు ఆదర్శప్రాయమని ప్రశంసించారు. వారిని చూసి తమ గురువు 'ప్రజాప్రతినిధులు ఎలా ఉండాలి' అనే పుస్తకం రాశారేమో అనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహబూబ్ నగర్‌లో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ఒక మంచి ప్రయోగాన్ని ప్రారంభించారని ఆయన అన్నారు. విశ్రాంత జూడీ లక్ష్మీ నారాయణ విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రేరణనిచ్చిందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం కూడా వారి సూచనలు, సలహాలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, రామకృష్ణ మఠం కోఆర్డినేటర్ రాజా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విషాదం.. ఈతకు వెళ్లి 13 ఏళ్ల బాలుడు గల్లంతు



**ప్రజాపక్షం/గద్వాల్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో ఆదివారం పెను విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లిన ఓ పాఠశాల విద్యార్థి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యాడు. ఈ ఘటనతో ఒక్కసారిగా గ్రామంలో శోకసంద్రం నెలకొంది. ఘటన వివరాలు స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమరవాయి గ్రామానికి చెందిన జయరాయ్(13) అనే బాలుడు స్థానిక పాఠశాలలో చదువుకుంటున్నాడు. ఆదివారం సెలవు దినం కావడంతో ఎండవేడిమి నుండి ఉపశమనం పొందేందుకు తన స్నేహితులతో కలిసి సమీపంలోని నీటి వనరు (బావిలో/వద్దకు ఈతకు వెళ్లాడు స్నేహితులందరూ కలిసి ఉత్సాహంగా ఈత కొడుతున్న సమయంలో జయరాజ్ ప్రమాదవశాత్తు నీటి లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతానికి వెళ్ళిపోయాడు నీటి లోతును అంచనా వేయలేక, ఈత రాక జయరాజ్ నీటిలో మునిగిపోతుండటం గమనించిన తోటి బాలురు గట్టిగా కేకలు వేశారు.

**గాలింపు చర్యలు:** బాలుర అరుపులు విన్న సమీపంలోని రైతులు, స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాలుడిని కాపాడే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న మల్దకల్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సహాయంతో నీటిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గంటలు గడుస్తున్నా బాలుడి జాడ లభించకపోవడంతో కుటుంబ సభ్యులలో ఆందోళన పెరుగుతోంది. చీకటి పడుతుండటంతో గాలింపు చర్యలకు కొంత ఆటంకం కలుగుతోంది.

**కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు:** అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు కళ్లముందే నీటిలో కలిసిపోవడంతో జయరాజ్ తల్లిదండ్రులు, బంధువులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. సంతోషంగా ఆడుకోవడానికి వెళ్లిన బిడ్డ తిరిగి రాకుండా పోయాడా అంటూ వారు పడుతున్న ఆవేదన చూసి గ్రామస్తులందరూ కంటతడి పెడుతున్నారు. మల్దకల్ ఎస్సై ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**అధికారుల హెచ్చరిక :** ఈ ఘటన నేపథ్యంలో మల్దకల్ మండల అధికారులు, పోలీసులు ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తుండటం సెలవు రోజులు కావడంతో పిల్లలు చెరువుల కుంటలు కాలువల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. నీటి లోతు తెలియని చోట ఈతకు వెళ్లడం ప్రాణాపాయమని తెలిపారు.

## ఆరోగ్య రంగంలో మహిళల పాత్ర మరింతగా బలపడాలి : కలెక్టర్




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్:** బాలికల ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతోనే వారిలో గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్‌ను అందజేస్తున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ అసుపత్రిలో 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పివి టీకాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టారని ఇందుకు 1772 డోసుల వ్యాక్సిన్ వేయనున్నారని ఆయన తెలిపారు. మహిళా దినోత్సావాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో మహిళల పాత్ర మరింత బలపడాలని, వారి సేవలు మరింతగా గుర్తింపు తెచ్చేలా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తదితరులు ఉన్నారు.

## కూచిపూడి నృత్యంలో చిన్నారికి తెలంగాణ స్వర్ణ నంది అవార్డు



**ప్రజాపక్షం/పెబ్బేరు:** పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన గడ్డం సుధాకర్ సంధ్య పోగు కూతురు ఎస్ఎస్ జై శ్రీకి 54 ప్రోగ్రామ్‌లలో, 14 అవార్డ్స్ 22 బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతులపైన ఫస్ట్ బహుమతి, తూడి మేగారెడ్డి ఎమ్మెల్యే చేతులపై ఒక్కసారి సన్మానం, వనపర్తి కలెక్టర్ చేతులపై 5 అవార్డ్స్, మొదటి బహుమతులు4, ద్వితీయ బహుమతులు 3, తృతీయ బహుమతులు 4 రావడం జరిగింది. ఎన్నో కూచిపూడి నాట్యాలు చేసి బహుమతులు పొందడం వలన గ్రామానికి మరియు వనపర్తి జిల్లాకు చెందిన అమ్మాయిని గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నవ భారత్ కళాక్షేత్రం వారి ఆధ్వర్యంలో తెలంగాణ స్వర్ణ నంది అవార్డు రావడం జరిగింది. తల్లి దండ్రులు మరియు గ్రామప్రజలు అభినందించడం జరిగింది.




## చట్ట సభల్లో సగం సీట్లతోనే సాధికారత : ఎన్ఎఫ్ఐడబ్ల్యు

**ప్రజాపక్షం/వనపర్తి టౌన్:** చట్టసభల్లో సగం సీట్లు రిజర్వేషన్‌తో మహిళా సాధికారత హక్కుల సాధన సాధ్యమని ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా గౌరవాధ్యక్షురాలు, మాజీ సర్పంచు కళావతమ్మ, జిల్లా అధ్యక్షురాలు, మాజీ సర్పంచు కృష్ణవేణి, పట్టణ కన్వీన జయమ్మ, ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ బాధ్యురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళావతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహిళా నేతలు, ప్రభుత్వ టీచర్లు, అంగన్వాడీ టీచర్లను శాలువాలతో సత్కరించారు. జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, టీచర్లు భాగ్య, శాంతాబాయి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. పలువురు పాటలు పాడిన కొందరు కవితలు వినిపించారు. కేతేపల్లి పంచాయితీ వార్డు మెంబర్లు లక్ష్మీ, కురుమయ్య, మాజీ కార్యదర్శి శివకుమార్, ఎఐపిఎస్ఓ జిల్లా కన్వీనర్ శివ, వంశీ, రమణ, నరసింహ శెట్టి, చిన్నమ్మథామసై పాల్గొన్నారు.

